

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

బుధవారం,3 డిశంబర్ 2025

8 పేజీలు


### సిఎం, డిప్యూటీ సిఎంలు స్వీకరించిన

# విజ్ఞప్తులు పరిష్కరించాలి

**- అధికారులకు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశం**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :**జిల్లాలోరాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రుల పర్యటన సమయంలో ప్రజల నుండి స్వీకరించిన విజ్ఞప్తులను పరిశీలించి పరిష్కరించాలని జిల్లాకలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు.స్థానిక కలెక్టరేట్ నుండి మంగళవారం జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రుల పర్యటన సమయంలో ప్రజల నుండి అందిన వినతుల పరిష్కారంపై అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు.ఈసందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు,ఉప ముఖ్యమంత్రివర్యులు పలుమార్లు విచ్చేసిన సమయంలో ప్రజలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతుల రూపంలో తమ సమస్యలను తెలియజేసారని,వాటిని సంబంధిత శాఖల అధికారులకు పంపించడం జరిగిందన్నారు. వాటిని పరిశీలించి ప్రజల వ్యక్తిగత సమస్యలపై నిబంధనలు మేరకు క్షేత్రస్థాయిలో పరిశీలించి వారిని ప్రాధాన్యతతో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఆయా గ్రామాలలో ప్రాంతాలు, సామజిక,మౌలిక సదుపాయాల కల్పన,తదితర సమస్యలను పరిష్కరించాలి కోరుతూ అందిన దరఖాస్తులను పరిశీలించి నిబంధనల ప్రకారం శాఖల వారీగా అందుకు అయ్యే వ్యయం, తదితర అంశాలపై ప్రతిపాదనలను

- తరువాయి 2లో..

### 5న పండుగ వాతావరణంలో

# మెగా పేరెంట్స్,టీచర్స్ మీట్

**- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**భీమవరం,మేజర్‌న్యూస్ :** పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో మెగాపేరెంట్స్,టీచర్స్‌మీట్ నిర్వహణపై జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మంగళవారం జిల్లా, డివిజనల్, మండల విద్యాశాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 5వ తేదీన జిల్లాలో అన్ని ప్రభుత్వం పాఠశాలలు, జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ పండుగ వాతావరణంలో నిర్వహించే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమానికి మంత్రులు, పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, ఎంపీటీసీ, జడ్పిటిసిలు, స్థానిక ప్రజాప్రతినిధులను సాదరంగా ఆహ్వానించాలన్నారు.ఈటీచర్స్‌పేరెంట్స్ సమావేశానికి ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఈసందర్భంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో విద్యార్థివిద్యా ప్రమాణాలు వివరించాల న్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వము విద్యార్థులకు అందిస్తున్న పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, స్కూల్ బ్యాగ్స్, షూస్ తదితర సౌకర్యాలగురించి తల్లిదండ్రులకు వివరించాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన లైబ్రరీ,ల్యాబ్, ఇతర బోధనా పరికరాలు గురించి తల్లిదండ్రులకు అవగాహన పరచాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో

- తరువాయి 2లో..

### ఎంపీ పుట్టా మహేష్‌కు

# మంత్రి లోకేష్ ప్రశంసలు

**- ఉంగుటూరు పి-4 ప్రజావేదిక సభపై ఆరా**



**ఢిల్లీ /ఏలూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ఇటీవల సంభవించిన మొంథా తుఫాన్ వల్లజరిగిన నష్టాన్ని వివరించి, కేంద్ర సాయాన్ని అభ్యర్థించేందుకు ఢిల్లీ వచ్చిన రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌కి మంగళవారం ఉదయం ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఇతర ఎంపీలు స్వాగతం పలికారు. ఆనంతరం నారా లోకేష్ కూటమి ఎంపీలతో భేటీ అయ్యారు.ఈ భేటీలో పాల్గొన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్రం దృష్టికి తేవాల్సినపలుఅంశాలపై చర్చించారు.

ఈసందర్భంగా సోమవారం ఉంగుటూరు మండలంలో జరిగిన పి-4 ప్రజావేదిక సభపై ఎంపీను ఆరా తీసిన నారా లోకేష్,మీరు బాగా పనిచేస్తున్నారని అభినందించారు. సోమవారం సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ను ప్రశంసించిన సంగతి తెలిసిందే.

# భవనంపై నుండి నెట్టివేయడంతో మహిళ మృతి



(ఫైల్ ఫోటో)





**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** పెంకిళ్లపాడు టిడ్కో గృహాల సముదాయంలో సి65 బ్లాక్ నుండి 4వ అంతస్తు పైనుండి తాడి రాధ అనే మహిళను భర్త ఇంటి పైనుండి క్రిందికి నెట్టివేయడంతో మహిళ అక్కడికక్కడే మృతి చెందింది.వివరాల్లోకి వెళితే జున్నూరు గ్రామంకు చెందిన జమ్ము రాధ తన భర్త నుండి విడిపోయి సుమారు 10 సంవత్సరాలు అవుతుందని స్థానికులు తెలిపారు.ఆ తరువాత తాడిసుధాకర్ అనేవ్యక్తితో7 సంవత్సరాలుగా సహజీవనంచేస్తూ టిట్కో సముదాయములో నివాసముంటున్నారు. దాడి సుధాకర్ యలమంచిలి మండలం గంగడుపాలెం గ్రామవాసి,ఎలక్ట్రిషియన్‌గా వృత్తి చేసుకుంటున్నాడు. ముందు భర్తకు ఇద్దరు ఆడపిల్లలు జన్మించారు,సోమవారం తెల్లవారుజామున 4 గంటలకు ఇరువురు మధ్య గొడవ జరగడంతో ఆమెతో సహజీవనం చేస్తున్న సుధాకర్ పైనుండి త్రోసివేసినట్లు మృతురాలు బంధువులు ఆరోపిస్తున్నారు.పాలకొల్లు పట్టణ పోలీసులు రంగ ప్రవేశం చేసి కేసును దర్యాప్తు చేస్తున్నారు, జిల్లా ఎస్పీ నయీమ్ అస్మీ,నరసాపురం డి.ఎస్.పి డాక్టర్ శ్రీ వేద,రూరల్ సీఐ జి శ్రీనివాస్, పట్టణ ఎస్సై పృధ్వి, సంఘటన స్థలం దగ్గర పర్యవేక్షించారు

# పూళ్ల గ్రామంలో వ్యక్తి హత్య - డాగ్ స్క్వాడ్ తనిఖీలు





(ఫైల్ ఫోటో )



**భీమడోలు,మేజర్‌న్యూస్ :** పూళ్ల గ్రామంలో పాతకక్షల నేపథ్యంలో ఒక వ్యక్తిని కిరాతకంగా కత్తితో నరికి చంపిన ఘటన మంగళవారం కలకలం రేపింది. భీమడోలు మండలం పూళ్ల గ్రామానికి చెందిన పాతల నాగరాజును అదే గ్రామానికి చెందిన కాండ్రు నాగతేజ అతని సన్నిహితులు కొంత మంది పాతల నాగరాజును కత్తితో అతికిరాతకంగా నరికి చంపారు.సమాచారం అందుకున్న భీమడోలు సీఐయూజే విల్సన్,ఎస్ఐ మదీనాబాషా ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఏలూరు నుంచి క్లూస్ టీం,డాగ్ స్క్వాడ్ బృందం వివరాలు సేకరించారు. ఈఘటనలో ప్రధాన నిందితుడు నాగతేజ అదేవిధంగా సహకరించిన పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈసందర్భంగా సీఐ యూజే విల్సన్ మాట్లాడుతూ ఘటనకు సంబంధించి ప్రాథమిక వివరాలను వెల్లడించారు.

# మా భూమి లోకి రాకుండా అడ్డుకుంటున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి



**ఏలూరు, మేజర్ న్యూస్ :** కామరకోట మండలం. వీరిశెట్టి గూడెం గ్రామానికి చెందిన భారతాల నాగలక్ష్మి కుమారుడు వరప్రసాదరావు తమ భూమిలోకి రాకుండా కొందరు అడ్డుకుంటున్నారంటూ జిల్లా కలెక్టర్ కి ప్రజా సమస్యల పరిష్కార వేదిక( పి జి ఆర్ ఎస్ )లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్ఎస్ నెంబర్ 4/3లో 1-50 సెంట్లు భూమిని తాత ముత్తాతల నుండి తాము సాగు చేసుకుంటూ న్నామని, గత కొంత కాలం క్రితం మా గ్రామానికి చెందిన ఆరుమళ్ళ దుర్గారావు అను అతను కొంత భూమిని మా పక్కన కొనుగోలు చేశారని తెలిపారు. నాటి నుండి మేము గత 80 ఏళ్ల నుండి నడిచే రహదారిని అడ్డుకొని మమ్ములను నడవనీయకుండా మా పై పెత్తనం చెలాయిస్తూ నోటికి వచ్చిన విధంగా దుర్భాషలాడుతూ మానసికంగా, శారీరకంగా నన్ను కుటుంబ సభ్యులను ఇబ్బందుల పాలు చేస్తున్నాడని జిల్లా కలెక్టర్‌కు ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు . వీరి శెట్టి గూడెం గ్రామ సర్పంచ్ అతని కుటుంబ సభ్యుడు కావడంతో గతంలో అధికార బలంతో మమ్మల్ని అడ్డుకుంటూ మా జీవన ఆధారమైన పొలంలోకి వెళ్ళనీయకుండా ఫెన్సింగ్ కూడా వేసి ఉన్నాడని ప్రజావాణిలో ఫిర్యాదు ద్వారా ఆరోపించారు. మా పంట భూమి వరి.నేడు కోతకు వచ్చి ఉన్నది. దిక్కు తోచని స్థితిలో ఏలూరు జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రజా ఫిర్యాదులలో ఫిర్యాదు చేశానన్నారు.

గ్రామ రెవెన్యూ అధికారిలు వచ్చి అది జిరాయితీ భూమిగా పరిగణించి మా పక్కన ఉన్న అసైన్మెంట్ భూమిలో నాలుగు గజాలు వెడల్పు గల రహదారిని వినియోగించు కోవాల్సిందిగా రెవెన్యూ అధికారులు నోటి మాటతో పరిష్కరించామని, సంతృప్తి చెందా మని మాతో సంతకాలు చేయించుకుని, ఉన్నతాధికారులకు తెలియజేశారు. గ్రామసమక్షంలోఇరువురు సరిహద్దు దారులకు సమాచారం ఇవ్వనందున. సర్వే రాళ్లతోపటిష్టమైనఏర్పాటు చేయకపోవడంతో అధికారులు చూపించిన సరిహద్దు రహదారి మా ప్రక్కన ఉన్న సరిహద్దుదారులు ప్రస్తుతం మమ్మల్ని వెళ్ళనీయకుండా అడు కుంటున్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు చట్టపరమైన చర్యలతో దృష్టి సారించి న్యాయం చేయవలసిందిగా అధికారులను భారతాల నాగలక్ష్మి కుమారుడు వరప్రసాద్ కోరారు.

# మున్సిపల్ అధికారులు కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్న ఆప్కాస్

**ఏలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో దాదాపు లక్ష మంది ఉద్యోగుల, కార్మికుల జీవితాలకు సంబంధించి బాధ్యత వహించే ఆప్కాస్ సంస్థ ,వేలాది మున్సిపాలిటీ కార్మికుల జీవితాలకు సంబంధించి బాధ్యత వహించే మున్సిపల్ అధికారులు కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుకుంటున్నారని ఏ.పీ మున్సిపల్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా కమిటీ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.సోమయ్య జిల్లా అధ్యక్షులు రేలంగి నాగరాజు, జంగారెడ్డిగూడెం కార్యదర్శి కె.విగ్నేష్,నగర అధ్యక్ష,కార్యదర్శులు లావేటి కృష్ణారావు, జి.వెంకటేశ్వరరావు,ఏ బాలు ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో వివిధ మున్సిపాలిటీలు, ప్రభుత్వ శాఖలలో ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ ఆప్కాస్ లో చేర్చి ఆప్కాస్ ద్వారా ద్వారా జీతాలు చెల్లిస్తున్నారు. ఇటీవల 60 సంవత్సరాలు నిండినవనే పేరుతో అనేకమంది కార్మికులను ఉద్యోగాల నుండి ఆపు చేశారు.ఏ ఉద్యోగికైనా రిటైర్మెంట్ వయస్సు వచ్చి ఉద్యోగం నుండి మాన్పించి వేసే సందర్భంలో కనీసం మూడు నెలల ముందు సమాచారం ఇచ్చి, నోటీసు ఇచ్చి అతనిని పనినుండి నిలిపివేయాలి.కానీ ఆప్కాస్ అధికారులు,మున్సిపల్ అధికారులు గత రెండు మాసాలుగా మున్సిపల్ కార్మికులతో పనులు చేయించుకుని జీతాలు చెల్లించకుండా ఇబ్బంది పెడుతున్నారు.

ఇదేంటి అని ప్రశ్నిస్తే? ఆప్కాస్ అధికారులు మీ జీవితాలు చెల్లించలేదని చెబుతున్నారు. ఆప్కాస్ అధికారులను అడిగితే 60 సంవత్సరాలు నిండినందువల్ల మిమ్మల్ని ఉద్యోగం నుంచి తొలగించామని చెబుతున్నారు. కానీ ఏ ఉద్యోగికి గాని, ఏ కార్మికుడికి గానీ ఆప్కాస్ అధికారులు గాని, మున్సిపల్ అధికారులు కానీ, మీకు 60 సంవత్సరాలు నిండినవి, మిమ్మల్ని విధుల నుండి ఆపు చేస్తున్నామని ఎలాంటి ముందస్తు సమాచారం గానీ, నోటీసు గానీ ఇవ్వలేదు. దీనివల్ల కార్మికులు పనులు చేసి జీతాలు పొందడం లేదు.తక్షణమే ఆప్కాస్ అధికారులు,మున్సిపల్ అధికారులు ఏ ఉద్యోగి కైనా, కార్మికుడికైనా 60 సంవత్సరాలు నిండినట్లయితే అతనిని పని నుండి నిలిపివేయాలనుకుంటే కనీసం మూడు మాసాలు ముందుగా నోటీసి ఇచ్చి,ఆ కార్మికులకు తెలియ జేయాలని కోరారు.

# పాస్టర్స్ అండ్ ఎల్డర్స్ ఆధ్వర్యంలో క్రిస్మస్ ఆరాధన




**నర్సాపురం,మేజర్ న్యూస్:** ప్రపంచ మానవాళి పాప పరిహారార్థమై ఏసుక్రీస్తు దివి నుండి భువికి దిగి వచ్చారని ఆచార్య రెవరెండ్ బిషప్ మురాల అన్నారు. మంగళవారం రాత్రి మిషన్ హై స్కూల్ గ్రౌండ్‌లోని జిడిఎం అసెంబ్లీలో జరిగిన పాస్టర్స్ అండ్ ఎల్డర్స్ అసోసియేషన్ క్రిస్మస్ ఆరాధన జరిగింది. సౌభాధ్యక్షులుగా ప్రముఖ న్యాయవాది చదలవాడ జ్ఞాన ప్రకాష్ వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జోసెఫ్ మురాల మాట్లాడుతూ ఏసుక్రీస్తు నిజమైన దేవుడు అని, మానవుల పాప పరిహారార్థం సిలువ వేయబడ్డాడని అన్నారు. డిసెంబర్ నెల అంతా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ పండుగను నిర్వహిస్తారు అన్నారు. శాంతి సమానత్వం, ఎదుటివారికి సహాయపడటం తదితర విషయాలను ఏసుక్రీస్తు ప్రపంచానికి తెలియ జేశారన్నారు. ప్రపంచ మానవులంతా ఏసుక్రీస్తు సేవలను కొనియాడుతూ క్రిస్మస్ పండుగను నిర్వహించాలన్నారు. మంచితనం, మానవత్వం అందరికీ చాటి చెప్పాలని ప్రపంచంలో ఉన్న మానవులందరూ శాంతి సౌభాగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గోడి దైవప్రసాద్, బాలం ప్రతాప్, సోడ దాసి శ్రీధర్, జేసుదాస్, కేజాన్, లాజరు, మోహనరావు, కృష్టాపర్ తదితరులు దైవ సందేశాన్ని అందించారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి : ఎమ్మెల్సీగోపీ మూర్తి





యలమంచిలి,మేజర్ న్యూస్: కృషి పట్టుదలతో చదివి విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎమ్మెల్సీ గోపి మూర్తి అన్నారు. దాతలు సహకారతో యుటిఎఫ్ రూపొందించిన పదో తరగతి టెస్ట్ పేపర్లు పుస్తకాలను మండలంలోని మేడపాడు, ఇలపకుర్రు శిరగాలపల్లి గ్రామాల్లో మంగళవారం పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమానికిగోపీ మూర్తి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కోశాధికారి పోలిశెట్టి క్రాంతి కుమార్,జి శ్రీనివాసరావు,ఏ పద్మనాభం,ముద్దుల బాపిరాజు,వి సందీప్ కుమార్ బీ శైలజ,వీ రవీంద్ర,వి నిరంజన్, పీవీ సత్యనారాయణ, జే వి ఆర్ నాగేశ్వరరావు, జిల్లా కౌన్సిల్ మానేపల్లి అనురాధ,జీ లక్ష్మీనారాయణ ,టి.ఉషారాణి, టి. ఎన్ అశోక్, ఉష తదితరులు పాల్గొన్నారు.

# సిఎం, డిప్యూటీ సిఎంలు స్వీకరించిన విజ్ఞప్తులు పరిష్కరించాలి

మొదటిపేజి తరువాయి

వెంటనే రూపొందించి సమర్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ,డిఆర్ఓ వి.విశ్వే శ్వరరావు,జిల్లా సీఈఓశ్రీహరి, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బి., వైద్య ఆరోగ్య,విద్యా శాఖ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 5న పండుగ వాతావరణంలో మెగా పేరెంట్స్,టీచర్స్ మీట్

మొదటిపేజి తరువాయి

నైపుణ్యంగల ఉపాధ్యాయులతో ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తున్న విషయం తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ఈకార్యక్రమానికి విచ్చేసిన తల్లిదండ్రులకు, విద్యార్థిని విద్యార్థులకు తాగునీరు, భోజన సదుపాయాన్ని కల్పించాలని అధికారులను ఆదేశించారు.ఈమెగాపేరెంట్స్ టీచర్స్‌మీట్ అధికారు లందరూ సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులు కోరారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పేరెంట్స్, టీచర్స్‌మీట్‌కు పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు హాజరయ్యేవిధంగా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు .పాఠశాలల్లో విద్యా బోధనకు వినియోగిస్తున్న బోధన పరికరాలు, సైన్స్ పరికరాలు, ప్రాజెక్ట్ వర్కులు తల్లిదండ్రులకు తెలిసేలా ప్రదర్శించి అవగాహన కల్పించాల న్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఈ.నారా యణ, సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ పి.శ్యాంసుందర్,డివిజన్, మండల విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్ నిర్మాణ పనులను పరిశీలించిన ఏఈ

**గోపాలపురం, మేజర్ న్యూస్ :** అన్నా క్యాంటీన్ భవన నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగంగా పూర్తి చేయాలని పబ్లిక్ హెల్త్ అసిస్టెంట్ ఇంజనీర్ గంది సందీప్ అన్నారు. గోపాల పురం పట్టణంలో నిర్మాణంలో ఉన్న అన్న క్యాంటీన్ భావన నిర్మాణ పనులను ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సంద ర్భంగా భవనానికి సంబంధించిన చుట్టూ ప్రహరీ గోడ, ముఖ ద్వారా గేటుకు నిర్మాణంలో తీసుకోవలసిన విషయాలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అనపర్తి, రాజానగరం, రంపచోడవరంలో నిర్మించిన అన్న క్యాంటీన్ భవన నిర్మాణ ప్రక్రియ పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. అదేవిధంగా కొలమూరు, గోపాలపురంలలో 60% పైగా భవన నిర్మాణం జరిగిందన్నారు. భవన నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలకు లోబడి భవన నిర్మాణం జరగాలన్నారు. నాణ్యతలో ఏమాత్రం రాజీ పడొద్దనీ త్వరితగతిన నిర్మాణం పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ కర్రీ అజయ్, టీడీపీ నాయకులు జ్యేష్ట, శ్రీధర్ తదితరులు ఉన్నారు.

# వెంకన్న ఆలయ అభివృద్ధి పనులకు విరాళం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి ఆలయ అభివృద్ధి పనులకు మంగళవారం నిడదవోలు మండలం, పురుషోత్తపల్లికి చెందిన సిరాపురపు కాశీ విశ్వనాథ్, శేషగిరి శ్రావణ్ కుమార్, వారి కుటుంబ సభ్యులు రూ.1,61,123లు విరాళంగా అందించారు. వీరికి అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. దాతలకు చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, సిబ్బంది స్వామివారి చిత్రపటాన్ని అందించారు.

# పెదవేగి ఆయిల్ ఫెడ్ కర్మాగారం ప్రైవేటీకరణ చేయవద్దు



**– నూతన ఆయిల్ ఫెడ్ కర్మాగారం నిర్మాణం చేయాలి**

**– ఎపి రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్**

**పెదవేగి,మేజర్ న్యూస్ :** పెదవేగి ఆయిల్ ఫెడ్ కర్మాగారం ప్రైవేటీకరణ చేయవద్దని, నూతన ఆయిల్ ఫెడ్ కర్మాగారం నిర్మాణం చేయాలని, అందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె. శ్రీనివాస్ డిమాండ్ చేశారు.మంగళవారం పెదవేగిలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు పామాయిల్ తోటలను పరిశీలించారు.ఈ సందర్భంగా కె.శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రములో రోజురోజుకీ ఆయిల్ పామ్ విస్తీర్ణం పెరుగుతోందన్నారు.దేశంలోనే అత్యధికంగా ఏలూరు జిల్లాలో ఆయిల్ పామ్ సాగు ఉందన్నారు. సహకార రంగంలో ఉన్న ఆయిల్ ఫెడ్ కర్మాగారాన్ని అభివృద్ధి చేయకుండా ప్రైవేటీకరించాల నే ప్రభుత్వ యోచన తగదన్నారు. ఒకవైపు ప్రైవేట్ ఫ్యాక్టరీలు లాభాలు గడించి మరిన్ని యూనిట్లు ఏర్పాటు చేస్తుంటే పెదవేగి ఆయిల్ ఫెడ్ కర్మాగారం అభివృద్ధికి నోచుకోకపోవడం బాధాకరమన్నారు. పాత మిషనరీతో ఉన్న ఆయిల్ ఫెడ్ కర్మాగారం స్థానంలో కొత్త కర్మాగారం నిర్మించడానికి బదులు ఉన్న ఫ్యాక్టరీని ప్రైవేటీకరించే చర్యలతో ఆయిల్ పామ్ రైతులకు అన్యాయం చేయడమే అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. నూతన ఆయిల్ ఫెడ్ కర్మాగారం నిర్మాణానికి ప్రభుత్వాలు నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేయడం అన్యాయమన్నారు. పెదవేగి ఆయిల్ ఫెడ్ కర్మాగారంలో వస్తున్న రికవరీ శాతం ఆధారంగానే ధర నిర్ణయం జరుగుతుందని చెప్పారు. తెలంగాణ రికవరీ శాతంపై ఆధారపడి ధర నిర్ణయించడం జరుగుతున్నదని అన్నారు.ఆయిల్ రికవరీ శాతం ఈ సంవత్సరం కూడా అశ్వరావుపేటలోని తెలంగాణ ఆయిల్ ఫెడ్ కర్మాగారంలో మన గెలలు మిల్లింగ్ చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా పెదవేగిలోని పాత ఆయిల్ ఫెడ్ కర్మాగారం స్థానంలో నూతన కర్మాగారం నిర్మించేందుకు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోళ్ళ అర్జునరావు,మెతుకు మెల్లి రాంబాబు,కూచిపూడి రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ క్రీడలకు ఎంపికైన జంగారెడ్డిగూడెం విద్యార్థులు



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** బాయ్స్ హై స్కూల్లో 8వ తరగతి చదువుచున్న వాడవలస దివ్యశ్రీ జాతీయస్థాయి జూనియర్ రగ్బీ పోటీలకు ఎంపికైంది. అలాగే తొమ్మిదో తరగతి చదువుతున్న కంచర్ల రామచైతన్య జూనియర్స్లో వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు.ఇటీవల గన్నవరం,కొవ్వూరులో జరిగిన నేషనల్ క్వాలిఫైయింగ్ పోటీలలో వీరు మంచి ప్రతిభను ప్రదర్శించి సెలెక్టర్ల దృష్టిలో పడి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరికి జరిగిన అభినందన సభలో ప్రధానోపాధ్యాయులు పట్నాల సోమశేఖర్ మాట్లాడుతూ దివ్య వాళ్ళ నాన్న సాధారణ ట్రాక్టర్ డ్రైవర్ అని అలాగే కంచర్ల రామ్ చైతన్య వాళ్ళ నాన్న చిన్న వీధి వ్యాపారస్తుడని వీరు పేదరికంలో పుట్టిన తమ పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ల ప్రోత్సాహంతో ధన సహాయం తో వివిధ స్థాయిలలో పోటీపడి ఈరోజు జాతీయస్థాయికి ఎదిగారని వారిని అభినందించారు. పీడీలు భూదేవి కామేశ్వరి కృషి ఈ విజయానికి కారణమని తెలియజేశారు. పాఠశాల ఫస్ట్ అసిస్టెంట్ శివప్రసాద్ మాట్లాడుతూ ప్రతిభకు పేదరికం అడ్డు కాదని,ఈ పిల్లలు జాతీయస్థాయి జట్టుకు ఎంపికై పాఠశాల పేరు ప్రతిష్టలను జాతీయస్థాయికి తీసుకువెళ్లారని హర్షం వ్యక్తం చేశారు .స్టాఫ్ సెక్రటరీ ఎంఎ నబీ,ఫిజికల్ డైరెక్టర్ సాయి శ్రీనివాస్,జూనియర్ రగ్బీ పోటీలకు జాతీయ స్థాయిలో ఎంపికైన దివ్యశ్రీ,వాలీబాల్ క్రీడాకారుడు రాం చైతన్య తదితులు మాట్లాడారు.

# భార్య,ఇద్దరు పిల్లలు కనిపించడం లేదంటూ పోలీస్ స్టేషన్‌లో వ్యక్తి ఫిర్యాదు

**టి.నర్సాపురం,మేజర్ న్యూస్ :** తన భార్య ఇద్దరు పిల్లలు కనిపించడం లేదని బొర్రంపాలెం గ్రామానికి చెందిన గంగిరెడ్ల అప్పలరాజు అనే వ్యక్తి టీ.నర్సాపురం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తనకు ఒక వ్యక్తిపై అనుమానం ఉందని ఫిర్యాదులో పేర్కొన్నాడు. తన భార్య కుమార్తె కుమారుడుతో కలిసి అదృశ్యమైందని ఆ ఫిర్యాదులో పేర్కొన్నాడు.జంగారెడ్డిగూడెం మండలానికి చెందిన అప్పలరాజు అనే వ్యక్తి టీ నర్సాపురం మండలంలోని బొర్రంపాలెం గ్రామంలో 8 సంవత్సరాల నుండి జీవిస్తున్నట్లు తెలిపారు. ఫిర్యాదు భవాని మాల వేసుకున్నందున ఈనెల 27వ తేదీన రాత్రి సుమారు 7 గంటల సమయంలో తన వీధిలో ఉన్న పీఠం వద్దకు వెళ్లగా భార్య పిల్లలు ఇంటి వద్ద ఉన్నట్లు తెలిపారు. మరలా తిరిగి రాత్రి సుమారు 10.30 నిమిషాలకు ఇంటికి వచ్చి చూడగా తన భార్య హిమజ, కుమార్తె కీర్తన, కుమారుడు సత్య విగ్నేష్ కనిపించక పోవడంతో ఆందోళన చెంది చుట్టు ప్రక్కల,పరిసర ప్రాంతాలు,బంధువుల ఇళ్లకు వెళ్లి వెతికినా ఆచూకీ తెలియలేదన్నారు.కాగా అదే గ్రామానికి చెందిన శానంపూడి కుమార్ అనే వ్యక్తి మీద తనకు అనుమానం ఉన్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసును ఎస్ఐ ఎం.జయబాబు ఆధ్వర్యంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# 13న ఏలూరులో భూసమస్యలపై రాష్ట్ర సదస్సు : బికెఎంయు నేతల వెల్లడి




**ఏలూరు,మేజర్ న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శత వార్షికోత్సవాల గౌరవార్థం 2025 డిసెంబర్ 13న ఏలూరులో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బి కే యం యు) ఆధ్వర్యంలో భూ సమస్యలపై రాష్ట్ర సదస్సు జరుగుతుందని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కంచర్ల గురవయ్య, బండి వెంకటేశ్వరరావు తెలిపారు. రాష్ట్ర భూ సదస్సుకు సంబంధించిన చేతి పత్రికలను మంగళవారం స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనంలో బికేయంయు,ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఆవిష్కరించారు.రాష్ట్ర సదస్సుకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి సుమారు 350 మంది వ్యవసాయ కార్మిక సంఘం కార్యకర్తలు పాల్గొంటున్నారని వారు తెలిపారు. సదస్సుకు ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య, ప్రధాన వక్తగా దారి దీపం పత్రికా సంపాదకులు డివివిఎస్ వర్మ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు జల్లి విల్సన్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్ కోటేశ్వరరావు, ఆవుల శేఖర్, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రావు, బి కే యం యు జాతీయ కార్యవర్గ సభ్యులు బి కేశవరెడ్డి, సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య తదితరులు పాల్గొంటున్నారని గురవయ్య, వెంకటేశ్వరరావు తెలిపారు.చేతి పత్రాల ఆవిష్కరణలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికేయంయు) జిల్లా సహాయ కార్యదర్శులు గోలిమే బాల యేసు,కూరాకుల బాబురావు, బికెయంయు నాయకులు టీవీఎస్ రాజు,పొట్టేలు పెంటయ్య, బుగ్గల ప్రభాకర్‌లతో పాటు ఏఐటియు సి జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి శ్రీనివాస్ డాంగే, జిల్లా సహాయ కార్యదర్శి పి కిషోంజిల్లా కోశాధికారి పుప్పాల కన్నబాబు, కార్యకర్తలు బి యేసు రత్నం కనకం జగన్, బి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యాన్ని భద్రం చేసే ప్రయత్నాలు ముమ్మరం చేసిన రైతులు



**భీమడోలు,మేజర్ న్యూస్ :** తుఫాను ఉధృతి తగ్గిన నేపథ్యంలో మండల ంలోని రైతులు ధాన్యాన్ని భద్రం చేసుకునే ప్రయత్నాలను ముమ్మరం చేశారు. వీరిని ఆదుకునేందుకు వ్యవసాయ అధికారులు తమ ప్రయత్నాలను మరింత విస్తృత పరిచారు.ఒక్కొక్క రైతు సేవ కేంద్రంలో 20కి తక్కువ కాకుండా టార్పాలిన్లు సిద్ధం చేశారు.ఎక్కువమంది రైతులు వీటి సేవలను వినియోగించుకున్నారు.ఈ విషయాలపై భీమడోలు వ్యవసాయాధికారి ఉషారాణి వివరణ కోరగా, సోమవారం వాతావరణం రైతులను ఆందోళనపరిచిందన్నారు. కానీ కేవలం 1.60 ఎం.ఎం. వర్షపాతం మాత్రమే నమోదు కావటం వారికి ఊరట కల్పించిందన్నారు. మండలంలో ఇంకనూ 2వేలు ఎకరాల్లో కోతలు జరగవలసి ఉందన్నారు. తుఫాను నేపథ్యంలో 2,600 మెట్రిక్ టన్నుల ధాన్యం ఆరబెట్టిన దశలో ఉండగా,1,500 మెట్రిక్ టన్నుల ధాన్యం బస్తాలలో భద్రపరిచారు అన్నారు. రైతులకు రైతులకు 244 బరకాలను పంపిణీ కోసం సిద్ధం చేశామన్నారు.తుఫాను ప్రభావం ఇంకనూ తగ్గని నేపథ్యంలో లోతట్టు ప్రాంతంలో కోతలు పూర్తయిన వరి పంటను ముందు జాగ్రత్తగా చర్యగా సురక్షిత ప్రదేశాలకు చేర్చి భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు.

# పిటిఎం-3ని విజయవంతం చేయాలి : ఎంఇఓ శ్రీనివాసరావు



**భీమడోలు,మేజర్ న్యూస్ :** విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు కోసం ప్రభుత్వం రూపొందించిన పిటిఎం-3.0కార్యక్రమన్ని విజయవంతం చేయాలని మండల విద్యాధికారి-1-ఇ.శ్రీనివాసరావు కోరారు. భీమడోలు మండలంలో విద్యార్థుల తెలుగు, లెక్కలు ,ఇంగ్లీషు సబ్జెక్టుల కనీస సామర్థ్యాలను పరిశీలించేందుకు ఆన్లైన్ కార్యక్రమం ఆయా పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయుల సహకారంతో కొనసాగుతోంది. దీనిలో భాగంగా మంగళవారం మండల విద్యాధికారి ఎంపిపి ప్రాథమిక పాఠశాల-3- పాఠశాలను సందర్శించారు. సిపిఎంటి -సత్య ప్రసాద్, సహకారంతో ఆన్లైన్ విధానంలో విద్యార్థుల సామర్థ్యాలనుఏ పరిశీలించారు. వివరాలను నమోదు చేశారు.ఈ ప్రక్రియ విద్యార్థుల సామర్థ్యాలలో గల అసమానవతలను గుర్తించి సరి చేసేందుకు సహకరిస్తుందన్నారు. మెగా పిటిఎం కార్యక్రమం విద్యార్థుల తల్లితండ్రులు, ఉపాధ్యాయుల మధ్య విద్యార్థుల భవిష్యత్తు విషయమై అవగాహన కల్పించడం,తో పాటు,వారు పరస్పరం సహకరించేందుకు దోహదపడుతుందన్నారు.మండల స్థాయిలో ఈనెల 7వ తేదీన నిర్వహించే ఎన్ఎంఎమ్ ఎస్ అర్హత పరీక్షలకు మండల వ్యాప్తంగా 82 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. వీరికి హాల్ టికెట్లు అందజేసే విషయమే నిబంధన మేరకు ఉపాధ్యాయులు సహకరిస్తున్నారని తెలిపారు దీనిలో భాగంగా భీమడోలుహై స్కూల్ నుంచి అత్యధికంగా 31 మంది ,ఎం.ఎం.పురం హై స్కూల్ నుంచి 9 మంది హాజరుకానున్నట్టు తెలిపారు. పరీక్షల నిర్వహణకు అవసరమైన ఏర్పాటు చేశామని తెలియజేశారు.

# నేడు కట్టుపాలెంలో ఐక్య క్రిస్మస్ ఆరాధన

**యలమంచిలి,మేజర్ న్యూస్ : పాస్టర్స్** అసోసియేషన్ ఆధ్వర్యంలో మండలంలోని కట్టుపాలెం గ్రామంలో బుధవారం సాయంత్రం 6గంటలకు లోకరక్షకుడైన యేసు క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని ఐక్య క్రిస్మస్ ఆరాధన ఘనంగా నిర్వహిస్తున్నట్లు పాస్టర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వీకే దాస్ తెలిపారు.మండల వ్యాప్తంగా ఉన్న ఆయా సంఘాల కాపరులు క్రైస్తవ భక్తులంతా పెద్ద ఎత్తున పాల్గొని ఐక్య క్రిస్మస్‌ను జయప్రదం చేయాలని విప్పర్తికె. దాస్ కోరారు.

# భగవద్గీత కంఠస్థ పోటీల్లో ప్రతిభ చూపిన గృహిణి మహాలక్ష్మి



**టి.నరసాపురం,మేజర్ న్యూస్ :** మండలానికి చెందిన గృహిణి భగవద్గీత కంఠస్థ పోటీల్లో ప్రతిభ చూపింది. కర్ణాటక రాష్ట్రం మైసూరు అవధూత దత్త పీఠంలో జరిగిన పోటీల్లో విజేతగా నిలిచి గోల్డ్ మెడల్ సాధించింది. దీనికిసంబంధించి వివరాలుఇలాఉన్నాయి. టి.నరసాపురానికి చెందిన మండం వెంకట మహాలక్ష్మి ఏడాదిగా భగవద్గీతను నిత్యం పారాయణ చేస్తున్నారు. ఇటీవల అవధూత దత్త పీఠం ఆధ్వర్యంలో భగవద్గీత కంఠస్థ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మహాలక్ష్మి పాల్గొని భగవద్గీతను అలవోకగా ఉచ్చరిస్తూ ఉత్తమ ప్రతిభ చూపారు. విజేతగా నిలిచి గోల్డ్‌మెడల్ సాధించారు. సోమవారం గీతా జయంతి సందర్భంగా మైసూరు ఆశ్రమంలో శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ చే గోల్డ్‌మెడల్‌ను,సర్టిఫికెట్‌ను అందుకున్నారు. ఈ సందర్భంగా గోల్డ్ మెడల్ గ్రహీత మహాలక్ష్మి మాట్లాడుతూ భగవద్గీతనుసరిగ్గాఅర్థం చేసుకుని, ఆచరణలో పెట్టగలిగితే మానసిక,శారీరిక ప్రశాంతత లభిస్తుందన్నారు. మనిషిని ఉద్ధరించడానికే భగవంతుడు తన వాక్కు ద్వారా భగవద్గీతను అందించారని, గీతాపఠనం జీవన విధానాన్ని మార్చే సాధనం అన్నారు. మనిషితోపాటుసమాజాన్ని సైతం ఉన్నత విలువలతో ముందుకుతీసుకు వెళ్లగలిగే దిక్సూచి భగవద్గీత అని,ప్రతీ ఒక్కరూ భగవద్గీత పారాయణం చేయాలన్నారు. ఏడాది పాటు నిత్యపఠనం ద్వారానే తనకు విజయం చేకూరిందని, ఈ క్రమంలో తనలో సైతం ఎంతో మార్పును సాధించగలినట్లు చెప్పారు. భగవద్గీత కంఠస్థ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించడం పట్ల టి.నరసాపురం గ్రామపెద్దలు, ప్రముఖులు మహాలక్ష్మిని అభినందించారు.

# చరిత్ర కలిగిన దేవాలయాలను అభివృద్ధి చేసుకోవాలి





**– వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే డా.కామినేని శ్రీనివాస్**

**కలిదిండి /కైకలూరు,మేజర్ న్యూస్ :** శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్ కలిదిండి మండలం శ్రీ పాతాళ భోగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు స్వామి వారి దర్శనం,స్వామివారి ఆలయ అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళు గొప్ప చరిత్ర కలిగిన ఇలాంటి దేవాలయాలను నిత్యం అభివృద్ధి చేస్తూ ఉండాలి. కొత్త కొత్త నిర్మాణాలతో దేవాలయాల రూప రేఖలు మార్చి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఎక్కువ నిధులు వెచ్చించి పాతబడిన దేవాలయాలకు పూర్వ వైభవం రప్పిస్తున్నామన్నారు. ప్రభుత్వం అందించే నిధులు సద్వినియోగం చేసుకొని ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని దేవస్థానం సిబ్బందికి, కమిటీ సభ్యులకు తెలిపారు. అనంతరం గురవాయిపాలెం గ్రామములో నాంది, సనోఫీ, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా ఈ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించటం చాలా సంతోషంగా ఉందని తక్కువ ధరకే గ్రామస్థులకు త్రాగునీరు అందిస్తున్నారు. యువతను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.

వాటర్ ప్లాంట్ ను చాలా అధునాతన టెక్నాలజీతో ఏర్పాటు చెయ్యటం విశేషం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కొయ్యలగూడెం - కన్నాపురం రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే ప్రారంభోత్సవం





**– రూ.3 కోట్ల 70 లక్షలు నిధులు మంజూరు**

**– జనవాణి కార్యక్రమంలో ఫిర్యాదులు స్వీకరించిన చిర్రి బాలరాజు**

**కొయ్యలగూడెం రూరల్ ,మేజర్‌న్యూస్ :** గత ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరి తో రహదారులు అభివృద్ధికి నోచుకోలేదని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన సంవత్సరంలో సంక్షేమం,అభివృద్ధి,సుపరిపాలన వైపు అడుగులు వేస్తూ ముందుకు సాగుతుందని పోలవరం నియోజకవర్గ శాసనసభ్యులు చెర్రీ బాలరాజు పేర్కొన్నారు. ముందుగా కొయ్యలగూడెం నుండి కన్నాపురంరోడ్డు పనులకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ వర్గం శ్రీనివాస్, జిల్లా నాయకులు గడ్డ మనుగు రవికుమార్ ,కరాటం సాయి, జన సేన జిల్లా సంయుక్త కార్యదర్శి మద్దతేజ, బొల్లిన నిర్మల కిషోర్ , రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యురాలు కాకి లక్ష్మీ,మేఘాలదేవి,చింతల వెంకట రమణ, పరింపుడు గ్రామపంచాయతీ సర్పంచ్ ముప్పిడి విజయ కుమారి ,పరంపూడి సొసైటీ అధ్యక్షులు దుగ్గిని శ్రీనివాస్, జనసేన మండల అధ్యక్షులు తోట రవి , పట్టణ అధ్యక్షులు మాదేపల్లి శ్రీనివాస్, ప్రముఖులు హాజరయ్యారు. అనంతరం మండల ప్రజాపరిషత్ కార్యాలయం వద్దఏర్పాటు చేసినటువంటి రైతన్న మీకోసం కార్యక్రమంలో మాట్లాడారు. జన వాణి కార్యక్రమంలో రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్నటువంటి అనేక ప్రజాసమస్యలనుపరిష్కరించే దిశగాకార్యక్రమంఏర్పాటు చేయడమైనదని పేర్కొన్నారు.

కూటమి ప్రభుత్వంఅధికారంలో కొయ్యలగూడెం మండలం పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలియజేశారు. ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీ మేరకు కోయిలగూడెం పోలీస్ స్టేషన్ చుట్టూ షాపింగ్‌కాంప్లెక్స్,డిగ్రీ కళాశాల,ఫైర్ స్టేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం అంగీకరించిందని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఇచ్చిన మాటను తూచా తప్పకుండా నెరవేరుస్తారని ఆయన అన్నారు.

జనవాణి కార్యక్రమంలో ఫిర్యాదులు అధికంగా రోడ్లు నిర్మించడం, నూతన పెన్షన్లు మంజూరు అవ్వకపోవడం , డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం, ధర్మ రావు పేట ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు,కోర్టు వివాదాలు, విద్యుత్ సమస్యలు,ఇంటి స్థలములు, గృహ నిర్మాణం కోసం నిధులు మంజూరు కావడం లేదని పలు సమస్యలు ప్రజలనుంచి అధికారులు ఫిర్యాదులు స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధికారి కిరణ్ కుమార్ మండల తహసిల్దార్ ఎం.నాగరాజు, డిప్యూటీ ఎంపీడీవో సురేష్, పరంపూడి పంచాయతీ సెక్రెటరీ ఇంచార్జ్ జగదీష్, పంచాయతీరాజ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ ,హౌసింగ్ డిపార్ట్మెంట్ సతీష్ ,కూటమి నాయకులు గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీ బాధితుడికి రూ.20వేలు పెన్షన్ మంజూరు చేయించిన ఎమ్మెల్యే రోషన్



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** పట్టణ తెలుగు దేశంపార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఉప్పలమెట్ట 19వ వార్డుకి చెందిన చలమచర్ల బాబీ కొద్దిరోజులుగా కిడ్నీ వ్యాధితో భాధ పడుతున్నాడని, డయాలసిస్‌తో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాడని, స్థానిక నాయకులు పట్టణ టిడిపి అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్ దృష్టికి తీసుకురాగా,ఎమ్మెల్యే రోషన్ కుమార్ కి తెలిపారు. ఎమ్మెల్యే వెంటనే అధికారులతో మాట్లాడి, పెన్షన్ వచ్చేలా ఆదేశించగా సంబదిత పేపర్స్ అన్ని తీస్కుని,నెల రోజుల్లో పెన్షన్ 20వేలు మంజూరు చేపించి,లబ్ధిదారుడికి మంగళవారం స్థానిక కూటమి నాయకులతో కలిసి అందించారు. సమస్య చెప్పిన నెల రోజుల్లోనే పరిస్కారం చూపిన ఎమ్మెల్యేకి, పట్టణ అధ్యక్షులకి, స్థానిక నాయకులకు లబ్ధిదారుడు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి రామచంద్ర రాజు,కంపా రాజేంద్ర,వెంపల రాజు,కోనేటి చంటి,షేక్ రషీద్, సీలం రాంబాబు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఇళ్ల స్థలాలు ,నిర్మాణం కోసం దరఖాస్తులు చేసుకోవాలి

**– నియోజకవర్గ టిడిపి కన్వీనర్ వీరమల్లు**



**ముదినేపల్లి ,మేజర్ న్యూస్ :** ఇప్పటివరకు ఎన్నడు ప్రభుత్వం నుండి స్థలాలు పొందని వారు ఇంటి నిర్మాణ రుణం పొందని వారు స్థలాలు ఇంటి నిర్మాణం కోసం ఈ నెల 14వ తేదీలోపు సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్‌కు దరఖాస్తులు చేసుకోవాలని నియోజకవర్గ టిడిపి కన్వీనర్ వీరమల్లు నరసింహారావు ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుదారులు భార్యాభర్త ఆధార్ , బ్యాంక్ అకౌంట్ , ఎంజి ఎన్‌ఆర్‌ఇజిఎస్ కార్డ్ , కుల , ఆదాయ , ఇంటి పట్టా , రేషన్ కార్డు జిరాక్స్ పత్రాలను బ్యాంక్ లింక్ అయి ఉన్న ఫోన్ నెంబర్ , పాస్ పోర్టు సైజ్ ఫోటోలతో సచివాలయంలో సంప్రదించాలన్నారు.

# పెంచలయ్యను చంపిన వారిని కఠినంగా శిక్షించాలి : సిపిఎం



**పోడూరు,మేజర్ న్యూస్:** గంజాయి మత్తుమందులను అడ్డుకొని నెల్లూరులో ప్రజలకు అండగా నిలిచిన కె.పెంచలయ్యను చంపిన వారిని, ప్రోత్సహించిన వారిని అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలనిసిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేత గోపాలన్ డిమాండ్ చేశారు. పోడూరు మండలం సిపిఎం కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పోడూరు కొత్తపేట అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లకార్డులతో కొవ్వొత్తులు వెలిగించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా గోపాలన్ మాట్లాడుతూ గంజాయి మత్తుమందులతో కుటుంబా లను నాశనం చేస్తున్నటువంటి ముఠాలను అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని అన్నారు. మరణాయు ధాలతో బైక్ పై వెళుతున్న పెంచలయ్యను తరిమితరిమి చంపడం గంజాయి మాఫియా ఉందనేది స్పష్టంగా తెలుస్తుందన్నారు. గంజాయి మత్తు మందులు అమ్మకాలు చేస్తున్న మహిళా కామాక్షి హత్యకు పాల్పడిన ఇతర ముఠా సభ్యులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. హత్యపై హెూంమంత్రి అనిత కనీసం స్పందించలేదని విమర్శించారు. ఈకార్యక్రమంలో నేతలు కె వెంకటేశ్వర్లు, పిల్లి ప్రసాద్,బి వెంకట్రావు,బి శ్రీను,ప్రజా సఎం ఉదయ్,డి బాలు,డి సంతోష్,డి ఈశ్వర్,డి వంశీ,టి దీవెన కుమార్, ఆర్ శశి కుమార్,ఏ వెంకటేష్,డి శ్రావణ్,వి లక్ష్మణరావు, ఎ పెద్దిరాజు,వి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలి : ఎమ్మెల్యే డా.కామినేని





**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** షష్ఠి ఉత్సవాలకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ అన్నారు. మండలంలోని సింగరాయపాలెం-చేవూరుపాలెం సెంటర్లో వేంచేసియున్న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి షష్ఠి కళ్యాణ మహోత్సవాలలో ఎమ్మెల్యే స్వామి వారి పుట్టలో పాలు పోసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్ కు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ రుద్రరాజు గంగా శ్రీదేవి , ఉత్సవ కమిటీ సభ్యులు బొంగు రవికుమార్,అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరంఆలయంలో స్వామివారి చిత్రపటాన్ని ఆయనకు బహుకరించారు.

షష్ఠి ఉత్సవ ఏర్పాట్లు పరిశీలించి సంతృప్తిని వ్యక్తంచారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు ఉప్పలపాటి విమల , వడ్లమాని నాగలలిత , నీలం శివరమేష్ ,పరసా కృష్ణ , బురుబోయిన సోవమ్మ ,కొట్టి సుబ్బలక్ష్మి ,తగాని నాగలక్ష్మి ,బెజవాడ నాగ వెంకట రాధాకృష్ణ , భట్టిప్రోలు నాగశిరీష , శౌంఠి నాగకొండ , నాయకులు కొత్తూరు విఠల్ , ఏఎన్ బాబు , పైడిపాటి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి



**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్ :** క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు కల్పించేలా చర్యలు చేపట్టాలని క్రీడల్లో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని శాప్ బోర్డ్ డైరెక్టర్ కొవ్వాసి జగదీశ్వరి తెలిపారు.శాప్ చైర్మన్ రవి నాయుడుతో ఏలూరులోని క్రీడా ప్రాంగణాన్ని మంగళవారం ఆమె సందర్శించి నట్లు ఆమె తెలియజేశారు. ఏలూరులో ఉన్న క్రీడా మౌలిక సదుపాయాలను చైర్మన్ రవి నాయుడు డైరెక్టర్ జగదీశ్వరి పరిశీలించినట్లు పేర్కొన్నారు. క్రీడా మౌలిక సదుపాయాలు అభివృద్ధిపై అధికారులకు చైర్మన్ రవి నాయుడు పలు సూచనలు చేశారన్నారు. ఈ పర్యటనలో శాప్ బోర్డ్ డైరెక్టర్లు రవీందర్, సంతోష్,డిఎస్‌డిఓ అజీజ్,ఇంజనీరింగ్ సిబ్బంది కూటమి నాయకులు ఉన్నారు.

## ములపర్రులో భూ రీ సర్వేపై గ్రామసభ




**పెనుగొండ,మేజర్‌న్యూస్:** పెనుగొండ మండలం ములపర్రు గ్రామంలో చేపట్టిన భూ రీ సర్వే పూర్తి కావడంతో మంగళవారం విఆర్వో కార్యాలయం వద్ద గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల డిప్యూటీ తాసిల్దార్ డి.రాజేష్ మాట్లాడుతూ ఈ గ్రామంలో భూరిసర్వే పూర్తయిందని, సర్వే చేసిన వివరాలనురైతులకు వివరించారు. ఇంకా ఏమైనా సమస్యలు అభ్యంతరాలు ఉంటే సరి చేసుకోవడానికి వీఆర్వోకి రైతులు తెలియజేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు గుత్తుల లోకేశ్వరరావు, సంక్రాంతి నాగేంద్ర, కూటమి నాయకులు, వీఆర్వో ఓంకార్, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రోషన్ తో గోదావరి జిల్లా సాధన సమితి సభ్యుల భేటీ



**జంగారెడ్డిగూడెం / చింతలపూడి,మేజర్ న్యూస్ :** ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్ద ఉదయం 9 గంటలకు శాసనసభ్యులు సొంగా రేషన్ కుమార్‌ని గోదావరి జిల్లా సాధన సమితి సభ్యులు కలిసి ఏలూరు జిల్లాను గోదావరి జిల్లాగా లేదా ఉత్తర గోదావరి జిల్లాగా నామకరణం చేయాలని వినతి పత్రం సమర్పించారు. క్యాబినెట్ సబ్ కమిటీకి తమ మద్దతు తెలియజేయాలని సభ్యులు కోరారు. పై విషయమై చింతలపూడి శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ సానుకూలంగా స్పందించి గోదావరి జిల్లా కొరకు వారి మద్దతును కూడా తెలియజేశారు. క్యాబినెట్ సబ్ కమిటీ కి ఈ ప్రాంత ప్రజల మనోభావాలు గోదావరి బంధాల్ని,సంస్కృతిని తెలియ జేస్తానన్నారు. వినతిపత్రం సమర్పించిన సభ్యులు కొండ్రెడ్డి కిషోర్,రాజన్న సత్యనారాయణ (పండు), నంబూరి రామచంద్ర రాజు, బొబ్బర రాజుపాల్ కుమార్, పిపిఎన్ చందర్రావు,పాలపర్తి శ్రీనివాస్,ముప్పిడి శ్రీనివాసరావు, దాకారపు కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రధాని మోడీ ఫోటో పెట్టాలి




**- బిజెపి మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు**

**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** మండలంలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయాలు, చౌక దుకాణాల్లో, విద్యాసంస్థలలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటోలతో పాటు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటో కూడా పెట్టాలని మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గుడ్ల రాంబాబు కోరారు. మంగళవారం రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మండలంలోని తాటాకులగూడెం రేషన్ షాప్ వద్ద ఆత్మ నిర్భర భారత్‌లో భాగంగా స్వదేశీ వస్తువులనే వినియోగిస్తాననే నా ప్రతిజ్ఞ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

అనంతరం బిజెపి మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కీలక భూమిక పోషిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటోలు ఉంటున్నప్పటికీ దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో లేకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇందుకోసం ఆయా కార్యాలయాలలో అధికారులు ప్రధాని మోడీ ఫోటో ఉండేలా కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు చాట్రాతి ప్రసాద్, మండల మాజీ అధ్యక్షులు కొండపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మంగళగిరిలో ఫిర్యాదులు స్వీకరించిన విప్ నాయకర్



**మంగళగిరి /నరసాపురం ,మేజర్‌న్యూస్ :** జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన జనవాణి కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ పాల్గొన్నారు.ఈసందర్భంగా రాష్ట్రంలోని నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వివిధ సమస్యలతో కూడిన ఫిర్యాదులను స్వీకరించారు.వెంటనే ఆసమస్యలను పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

## పారిజాత గిరిలో అష్ట దళ పాదపద్మారాధన సేవ



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** గోకుల తిరుమల పారిజాత గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో మార్గశిర మాస శుద్ధ ద్వాదశి మంగళవారం సందర్భంగా అష్టదళపాద పద్మారాధన సేవ స్వర్ణపుష్ప అర్చన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తూర్పు గోదావరి జిల్లా రావులపాలెం గ్రామానికి చెందిన అయ్యప్ప సేవా సమితి సభ్యులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రావులపాలెం అయ్యప్ప స్వాములుచే సమర్పించబడిన విశేష పుష్ప మాలికలతో స్వామివారిని సుందరంగా అలంకరించటం జరిగింది. అనంతరం 108 స్వర్ణ పుష్పములతో శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అష్టోత్తర శతనామ అర్చన కార్యక్రమం, విశేష ప్రసాద నివేదన, నక్షత్ర హారతి, మొదలగు కార్యక్రమములు ఆలయ అర్చకులు నల్లూరు రవికుమార్ ఆచార్యులు, రిషికేష్, రాఘవాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానములో నిర్వహించినట్టుగానే పారిజాత గిరి స్వామివారి ఆలయంలోప్రతి మంగళవారం స్వామివారికి ఉదయం 10.30నిమిషలకు ఈ అష్టదళ పాద పద్మ ఆరాధన సేవ కార్యక్రమం నిర్వహిస్తారని కార్య నిర్వహణ అధికారి కలగర శ్రీనివాస్ తెలియజేశారు.

## వ్యవసాయ విద్యార్థుల క్షేత్ర సందర్శన



**పెనుగొండ ,మేజర్ న్యూస్:** పెనుగొండ మండలం చినమల్లం గ్రామంలో ఆచార్య ఎన్.జి.రంగ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన రాజమహేంద్రవరం వ్యవసాయ కళాశాల విద్యార్థులు జాతీయ సేవా పథకం కార్యక్రమంలో భాగంగా శనివారం మట్టి నమూనా సేకరణ, క్షేత్ర సందర్శన, అలాగే వేస్ట్ డీకంపోజర్ తయారీపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మారుటేరు ప్రధాన శాస్త్రవేత్త డా. సి.హెచ్. శ్రీనివాస్ (భూసార విభాగం) మాట్లాడుతూ రైతులు వరికోత తరువాత మిగిలే వరిబ్యారు గడ్డిని పొలాల్లోనే కాల్చివేయకుండా వేస్ట్ డీకంపోజర్ సహాయంతో కుళ్ళబెట్టి భూమికి సారవంతం చేసే విధానాన్ని వివరించారు.వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్ డా.టి. ఉషారాణి మట్టి నమూనా సేకరణ తీరును వివరిస్తూ ఒక హెక్టార్ భూమిలో 10 - 15 చోట్ల జిగ్‌జాగ్ విధానంలో వరిపొలాల్లో 15 సెం.మీ లోతులో 'వి'ఆకారంలో నమూనాలు సేకరించాలని, తరువాత సేకరించిన మట్టిని బాగా కలిపి 500గ్రాముల సమ్మిళిత నమూనా ప్రయోగశాలకు పంపాలని తెలిపారు.ప్రొఫెసర్ డా.పి.అమ్మాజీ సేంద్రీయ వ్యవసాయ ప్రాధాన్యత, భూమి ఆరోగ్య పరిరక్షణలో సేంద్రియ పద్ధతుల పాత్రపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి డా.సి.హెచ్. సునీత, గ్రామస్తులు, అలాగే వ్యవసాయ కళాశాల నాల్గవ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

# 'మన డబ్బులు - మన లెక్కలు ' పై అవగాహనను కలిగి ఉండాలి





**- ఎస్‌హెచ్‌జి ప్రతినిధులు,బ్యాంకర్లతో సెర్ఫ్ సీఈవో కరుణ సమావేశం**

**నరసాపురం,మేజర్ న్యూస్:** స్వయం సహాయక సంఘాల సభ్యులు ప్రభుత్వం త్వరలో అమలు చేయనున్న మన డబ్బులు - మన లెక్కలు కార్యక్రమం పై పూర్తి అవగాహనను కలిగి ఉండాలని సెర్ఫ్ సీఈవో వాకాటి కరుణ అన్నారు. మంగళవారం స్థానిక మండల సమైక్య కార్యాలయంలో బ్యాంకర్లు, ఎస్ హెచ్ జి సభ్యులు, సర్ఫ్ సిబ్బందితో ఆమె సమావేశమయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఈఓ కరుణ మాట్లాడుతూ నెల నెల లెక్కలు రాయడం,నమోదు చేయడంలో జవాబు దారీతనం, పారదర్శకత కోసం మన డబ్బులు మన లెక్కలు కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. స్వయం సహాయక సంఘ సభ్యులు డిజిటల్ లెటర్సి పెంపొందించడం సంఘ సభ్యుల్లోని వారికి సంఘం ఆర్థిక లావాదేవీల పై సంపూర్ణ అవగాహన నమ్మకం కలిగించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. సభ్యులు లెక్కల్లో తేడాలు ఉంటే ఫిర్యాదులు కూడా చేయవచ్చునన్నారు. శ్రీనిధి మేనేజింగ్ డైరెక్టర్ జివిబీడీ హరి ప్రసాద్ మాట్లాడుతూ ఈ నారీ వ్యవస్థ కార్యక్రమం ఉపయోగాలను వివరించారు. స్త్రీ నిధి ద్వారా స్వయం సహాయక సంఘాల సభ్యులు రుణాలు పొందిలోకి రావాలన్నారు. తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి నట్లయితే మరి కొంతమందికి రుణ సౌకర్యం కల్పించే అవకాశం ఏర్పడుతుందన్నారు. బ్యాంకర్లు లేవనెత్తున వాళ్ళు సందేహాలను ఈ సందర్భంగా వారు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ పి డి ఎం ఎస్ ఎస్ వేణుగోపాల్, లీడ్ బ్యాంకు మేనేజర్ నాగేంద్రప్రసాద్, డిపిఎం లు ఐబి వెంకటేశ్వరరావు, కొండేటి శ్రీనివాస్, మోకా శ్రీనివాస్ ప్రసాద్, బాలాజీ, కుసుమ కుమారి, శ్రీనిధి ఏజీఎం రమణమ్మ, బ్యాంకు కంట్రోలర్లు, బ్యాంకర్లు, పరసాపురం ఏపీఎం జక్కంపూడి నాగభూషణం నాయుడు జిల్లాలోని అన్ని మండలాల ఏపిఎం, డిపిఎం, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

## 'యునైటెడ్ కాపు వనిత క్లబ్ చే వృద్ధాశ్రమంలో షుగర్ పరీక్షలు



**పాలకొల్లు,నర్సాపురం,మేజర్‌న్యూస్:** నరసాపురానికి చెందిన యునైటెడ్ కాపు వనితాక్లబ్ ఆధ్వర్యంలో పాలకొల్లులో ఉన్న రాహుల్ సామాజిక సేవా వృద్ధాశ్రమంలోని వృద్దులకు పాలకొల్లు శ్రీ విజయ దయాగ్నస్టిక్స్ సెంటర్ వారిచే ఉచితంగా షుగర్,బి.పి పరీక్షలు నిర్వహించి తగిన సూచనలు అందచేయడమే కాకుండా వారి స్నాక్స్, పండ్లు పంపిణీ చేశారు.

మంగళవారం జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు,పశ్చిమ గోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ సిరిగినీడి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ఎన్నో వ్యయప్రయాసలకు లోనవుతూఎంతోఆదరంగా వృద్ధాశ్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులు జోగాడ ఉమామహేశ్వరరావుని అభినందించారు.ఉచితంగా పరీక్షలు నిర్వహించిన విజయ దయాగ్నోస్టిక్స్ అధినేత కొమ్ముల మురళీకృష్ణకి వనితాక్లబ్ తరుపున అభినందనలు తెలియచేశారు. సుగర్, బి.పిలు సర్వసాధారణ మయ్యాయని, అందువలన సమతుల ఆహారంతో ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మానసికంగా, శారీరకంగా ఒత్తిడి లేకుండా జీవితం గడపాలని రాజ్యలక్ష్మి సూచించారు.

ఈ కార్యక్రమంలో నిర్వాహకులు జోగాడ ఉమామహేశ్వరరావు,వనితాక్లబ్ అధ్యక్షురాలు బండి స్వర్ణలత,కార్యదర్శి రంగినీడి భరణి,కోశాధికారి సలాది మణికర్ణిక తదితరులు పాల్గొన్నారు.

## నిర్వాసితులకు వివాదాలు లేని భూములను సేకరణ

**- చింతూరు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డి.చంద్రశేఖర్**



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** మండలంలోని పి.అంకం పాలెం గ్రామ సచివాలయం వద్ద చింతూరు భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డి.చంద్రశేఖర్, పిఅంకం పాలెం ఎంపీటీసీ నాలి శ్రీను,సర్పంచ్ బుద్ధ జగ్గారావు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. తూర్పుగోదావరి జిల్లా విఆర్‌పురం మండల ంలో రామవరం, రామవరప్పాడు గ్రామస్తులకు జీలుగు మిల్లి మండలం కామయ్యపాలెం పి.అంకంపాలెం పంచాయతీలలో 220 ఎకరాలు భూమి సేకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే కామయ్యపాలెం పంచాయ తీలో 102, పి.అంకంపాలెం పంచాయతీలో 65 ఎకరాలు భూమిని సేకరించామని తెలిపారు.ఏ విధమైన వివాదాలు లేని భూమి 40 ఎకరాలు సేకరించవలసి ఉందని తెలిపారు. భూమిలో ఉన్న చెట్లకు బోర్లకు ట్రిప్ లకు కూడా పరిహారం అందజేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్ర మంలోబండారు అనిల్.రమేష్.తోటబాలు .స్పెషల్ ఆర్ఐటి వీరస్వామి. స్పెషల్ సర్వేయర్ సిహెచ్ వి రమణ.వీఆర్వో జగదీశ్వరి. రైతులు పాల్గొన్నారు.

# అఖిలభారత సిఐటియు మహాసభలను జయప్రదం చేయండి




**పెనుగొండ, మేజర్ న్యూస్ :** విశాఖపట్నంలో డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు ఐదురోజులపాటు జరిగే సిఐటియు అఖిల భారత 18వ మహాసభను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నూతన కమిటీ అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి, కోశాధికారి పెనుగొండలో విలేకరుల సమావేశంలో కోరారు. స్థానిక త్యాగరాజు భవనంలో జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు కర్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ పెనుగొండలో రెండు రోజులపాటు జరిగిన జిల్లా మహాసభలకు సహకరించిన ప్రజలకు,కార్మికులు, ఉద్యోగులు, శ్రేయోభిలాషులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం అందులో భాగంగా లేబర్ కోడ్‌లను తెచ్చిందని, వీటివల్ల కార్మికులు తమ హక్కులను కోల్పోతారని చెప్పారు. పని భద్రత, పింఛను, కనీస వేతనం, పిఎఫ్, ఇఎస్ఐ, బోనస్ వంటివి అమలు కావన్నారు.

ఇప్పటికే నిత్యావసర ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాల్లేవని, ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ కేంద్రం నిర్వీర్యం చేయడంతోపాటు ప్రైవేటీకరి స్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పీవీ ప్రతాప్ ,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు నాగిశెట్టి గంగారావు, కే.తులసి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎస్.కె పాదుషా పాల్గొన్నారు.

## హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన విప్ నాయకర్



**మంగళగిరి /నరసాపురం, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నర్సాపురం శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ మంగళవారం ఆంధ్రప్రదేశ్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. జనసేన పార్టీ రాష్ట్ర ప్రోగ్రాం కమిటీ కో-ఆర్డినేటర్ కళ్యాణం శివ శ్రీనివాస్ ఇటీవల హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ గృహ నిర్మాణ శాఖ లో మరింత పురోగతి సాధించాలని ఆకాంక్షించారు.

## జై భవాని జై జై భవాని నామస్మరణలతో మార్మోగిన సిద్ధాంతం



**పెనుగొండ ,మేజర్ న్యూస్:** సిద్ధాంతం గ్రామంలో గురు భవాని మూడేళ్ల శ్రీనివాస్ భవాని ఆధ్వర్యంలో మంగళవారం సుమారు 100 మంది భవానీలు గ్రామంలో నగర సంకీర్తన నిర్వహించారు. జై భవాని జై జై భవాని అంటూ గ్రామంలో నగర సంకీర్తన చేయడంతో గ్రామమంతా జై భవాని నామస్మరనలతో మారు మ్రోగింది. ఈ సందర్భంగా గురుభవాని శ్రీనివాస్ భవాని మాట్లాడుతూ శుక్రవారం 5వ తేదీ సుమారు 200 మంది భవానీలతో జ్యోతి ఊరేగింపు, అనంతరం దేవిసెంటర్లో భవానీలు నిప్పులు గుండం తొక్కే కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

## అంగన్వాడీల దీర్ఘ కాలిక సమస్యలు వెంటనే పరిష్కరించాలి



**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** అంగన్వాడీలకు చెందిన దీర్ఘ కాలిక సమస్యలన్నింటిని వెం టనే పరిష్క రించాలని పెనుమంట్ర ఐసిడిఎస్ పాజెక్ట్‌కు చెందిన పెను మంట్ర, ఆచంట, పెనుగొండ అంగన్వాడీ సెక్టార్ల ప్రతినిధులు జి. విజయలక్ష్మి, వై. ఉషారాణి, కే.తులసి కోరారు. మంగళవారం ఈ మేరకు స్థానిక ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద ఐసీడీఎస్ అధికారిణి అంగర కృష్ణ కుమారికి తమ డిమాండ్స్ కూడిన వినతి పత్రం ఇచ్చారు. రాష్ట్రంలో పేద గర్భిణీలు, బాలింతలు,చిన్నపిల్లలకు అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు,మినీ వర్కర్లు అనేక సేవలు అందిస్తున్నారని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 2019 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదని, అంగన్వాడీలకు వేతనాల పెంపు తదితర సమస్యలు పరిష్కారం చేయాలని కొరగా,2024 జూన్‌లో అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేలకు పెంపుదల,ఇతర సమస్యలు పరిష్కారం చేస్తానని మినిట్స్ ఇచ్చారు. అయినా నేటి వరకు వేతనాలు పెంచలేదని వారు వాపోయారు. అంగన్వాడీలో అన్ని సెంటర్ లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని కోరారు. కొంతమంది మినీ వర్కర్లు వారు 10వ తరగతి పాస్ అయినా మెయిన్ సెంటర్ గా అప్ గ్రేడ్ చేయలేదని, గ్రాట్యూటీ జీవో నంబర్ 8ను సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గైడ్ లైన్స్ రూపొందించలేదని వాపోయారు.ఈ సమస్యల పరిష్కారం చేయాలన్న కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా డిసెంబర్ 12వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తామని వారు పేర్కొన్నారు.

# కొత్తూరు జూట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి





**– ఎమ్మెల్యే బడేటి,ఎంపి పుట్టా మహేష్‌కు ఐ.ఎఫ్.టి.యు.బృందం వినతి**

**ఏలూరు,మేజర్ న్యూస్** : కొత్తూరు జూట్ కార్మికులకు ఈఎస్ఐ ద్వారా అన్‌- ఎంప్లాయిమెంట్ బెనిఫిట్స్ ఇప్పించవలసిందిగా ఎమ్మెల్యేని,ఎంపీని కోరిన ఐ.ఎఫ్.టి.యు.బృందం ఢిల్లీలో ఇఎస్ఐ అధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఏలూరు,కొత్తూరు జూట్ మిల్లులు అర్ధాంతరంగా మూసివేసిన కారణంగా ఈఎస్ఐ ద్వారా కార్మికులకు రావలసిన అన్‌-ఎంప్లాయిమెంట్ బెనిఫిట్స్ ని ఇప్పించే విధంగా చూడాలని కోరుతూ ఐ.ఎఫ్.టి.యు. ప్రతినిధి బృందం ఎమ్మెల్యే బడేటి చంటిని కలిసి వినతి పత్రం సమర్పించారు.ఎం.ఎల్.ఎ. ద్వారా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్‌ని కూడా కలిసి వినతి పత్రం సమర్పించారు.ఎం.పి. సానుకూలంగా స్పందించారు. అన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. తాను ఢిల్లీ వెళుతున్నాననీ, ఈ నెల 3 లేదా 4న ఢిల్లీలో ఈఎస్ఐ అధికారులతో మాట్లాడి అన్‌- ఎంప్లాయిమెంట్ బెనిఫిట్స్ వచ్చే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు . తన పిఏ ద్వారా ఎప్పటికప్పుడు విషయాలు తెలియజేస్తానని కూడా చెప్పారు.

ఈ విషయాన్ని తన పర్సనల్ డైరీ లో రాసుకున్నారు.

ఈ విధంగా వెంటనే స్పందించిన ఎం.పికి, ఎమ్మెల్యేకి ఐఎఫ్‌టియు తరుపున ధన్యవాదాలు తెలియజేశారు.ఎమ్మెల్యేని, ఎంపీని కలిసిన ప్రతినిధి అందంలో ఐ.ఎఫ్.టి.యు.రాష్ట్ర సహాయ కార్యదర్శి యు.వి,రాష్ట్ర కమిటీ సభ్యులు బి. సోమయ్య,జూట్ మిల్లు ఇఫ్టూ కార్యకర్తలు కోసూరి నూకరాజు, బగాది రమణ, కింతల చిట్టయ్య, బుడుమూరి శ్రీను, బుద్ధా నాగేశ్వరరావు,తెంటు సింహాచలం, త్రినాథ్,కొత్తూరు జూట్ మిల్లు కార్యకర్తలు ఆర్నేపల్లి దుర్గారావు, వి.వెంకట్రావు,బాలాజీ,కప్పా దుర్గారావు తదితరులు ఉన్నారు

## అర్హుల ఇంటి ముంగిటకే పింఛన్లు : చైర్మన్ గంటా త్రిమూర్తులు



**భీమవరం,మేజర్ న్యూస్** : పట్టణంలోని 10వ వార్డు యాదవుల వీధిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం భవ్యంగా నిర్వహించబడింది.రాష్ట్ర కృష్ణ బలిజ పూసల వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు ఆధ్వర్యంలో లబ్ధిదారుల ఇంటి ముంగిటకే పింఛన్లు అందజేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా చైర్మన్ త్రిమూర్తులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, అర్హులైన పేదవారందరికి ప్రభుత్వం అందించే ఆర్థిక భరోసా మరింత బలపడేలా చర్యలు చేపట్టామని తెలిపారు.

పేదలు, వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు ఎలాంటి ఇబ్బంది లేకుండా వారి గడప వద్దకే పింఛన్లు అందేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన వ్యవస్థను అమలు చేస్తోంది. మాట మీద నిలబడే ఈ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే పరమావధిగా ముందుకు సాగుతోంది అన్నారు.ఈ కార్యక్రమంలో యలమంచిలి శ్రీనివాసరావు, కాపా అమర్ బాబు,విన్నకోట వినాయక్ బాబు,మల్లువలస రాము,గోలగాని దుర్గారావు, గోలగాని రాంబాబు, మద్దుల సాయిరాం, గాదం భాస్కర్, సచివాలయం సిబ్బంది, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 9వ రోజుకు చేరిన ఆర్టీసీ కార్మిక సంఘాల నిరాహార దీక్షలు




**ఏలూరు,మేజర్‌న్యూస్** : ఏలూరు ఆర్టీసీ నిర్వహిస్తున్న పెట్రోల్ బంక్‌లో జరిగినఅవినీతితో ఎటువంటి సంబంధం లేని ముగ్గురు ఉద్యోగస్తుల అక్రమ సస్పెన్షన్లను రద్దు చేయాలని ఆర్టీసీ డిపో వద్ద ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్ననిరాహార దీక్షశిబిరం మంగళ వారం తొమ్మిదో రోజుకు చేరింది. తొమ్మిదో రోజు దీక్షలో జే యు ఎమ్ రావు,ఓ.చిరంజీవి, పివి రమణ,వి సూరన్న, సిహెచ్ ఎస్ఎస్ నారాయణ,బివిఎస్ చలం, కేవీ రావు,పివి వివిఆర్ కుమార్ కూర్చున్నారు. తొమ్మిదో రోజు దీక్షలను జేఏసీ నాయకులు ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఏలూరు డిపోగౌరవఅధ్యక్షులువై శ్రీనివాస్ ప్రారంభించారు.

## అత్యున్నత మార్కులు సాధించాలలి : ఎంపీపీ ఇనుకొండ ధనలక్ష్మి



**యలమంచిలి,మేజర్ న్యూస్:** పదో తరగతి విద్యార్థులంతా చక్కని ప్రణాళిక అబద్ధం గా చదివి అత్యంత మార్కులను సాధించాలని యలమంచిలి ఎంపీపీ ఇను నుకొండ ధనలక్ష్మి, రవికుమార్ అన్నారు. మండలంలోని ఏనుగు లంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యుటిఎఫ్ రూపొందించిన టెస్ట్ పేపర్లు పుస్తకాలను ఎంపీపీ ఆర్థిక సహకారంతో మంగళవారంఅందించారు. ఈ సందర్భంగా ప్రముఖ సామాజికవేత్త ఇను నుకొండ రవికుమార్ మాట్లాడుతూ ఒక మనిషి దగ్గర్నుంచి దేనినైనా దొంగిలించవచ్చు కానీ విద్యను ఎవరు తీసుకుని వెళ్ళలే ర న్నారు. జీవితాలను మార్చే శక్తి విద్యకు మాత్రమే ఉందన్నారు. విద్యకు మాత్రమే ఉందన్నారు అన్నారు.

ఈ కార్యక్రమం యుటిఎఫ్ కోశాధికారి పోలిశెట్టి క్రాంతి కుమార్, ఎస్ ఎస్ వి అవధాని, ఉపాధ్యాయులుఅడబాల వెంకటేశ్వరరావు, నారిన మురళీకృష్ణ కే శరత్ బాబు నార్ని రామకృష్ణ, వీ జగ్గారావు పి బాబురావు, జి శ్రీదేవి ఎం సుభద్ర, బొద్దేశ్వర రావు, పివి మీనాక్షి, టీ గాంధీ, వై వి చల్లారావువై.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# టౌన్ హాల్లో ఉరి వేసుకుని రొయ్యల వ్యాపారి ఆత్మహత్య



**భీమవరం,మేజర్ న్యూస్** : ఆర్థిక సమస్యలు మరో ప్రాణాన్ని బలి తీసుకున్న ఘటన భీమవరం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.రొయ్యల వ్యాపారి అడబా శివ (40) ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.నాచువారి సెంటర్‌కు చెందిన శివ ఇటీవల పాలకోడేరు మండలం గొల్లల కోడేరు గ్రామంలోని సంజన అపార్ట్మెంట్ డి-బ్లాక్‌లో అద్దెకు కుటుంబంతో నివసిస్తున్నాడు. రొయ్యల వ్యాపారం చేస్తూ ఇటీవలి కాలంలో భారీ ఆర్థిక నష్టాలు రావడం వల్ల తీవ్ర మనస్తాపానికి గురైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.డిసెంబర్ 1 రాత్రి సుమారు 10.10 గంటలకు శివ భీమవరం టౌన్‌హాల్‌లోని రూమ్ నెం.106 ను అద్దెకు తీసుకొని అందులో ఫ్యాన్‌కు ఉరివేసుకున్నాడు.ఈ విషయం మంగళవారం సాయంత్రం 6.15 గంటల సమయంలో పోలీసులకు తెలియడంతో వీఆర్వో, వన్‌టౌన్ ఎస్ఐ కిరణ్‌కుమార్, సిబ్బంది అక్కడికి చేరుకుని తలుపులు తెరిపించి పరిశీలించగా శివ ఉరివేసుకుని మృతి చెందిన స్థితిలో కనిపించాడు.ప్రాథమిక సమాచారం ప్రకారం ఆర్థిక లావాదేవీల సమస్యల కారణంగానే అతడు తీవ్ర నిరాశకు గురై ఈ దారుణ నిర్ణయం తీసుకున్నాడని పోలీసులు పేర్కొన్నారు.మృతుడికి భార్య, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. తండ్రి ఫైర్ డిపార్ట్మెంట్లో పనిచేసి రిటైర్ అయ్యారు.పోలీసులు కేసు నమోదు విచారణ ప్రారంభించారు.

## నడిపూడి పంచాయితీ నిధులు గోల్ మాల్ ఫిర్యాదులపై చర్యలేవి ?

**- క్లస్టర్ ఇన్‌ఛార్జ్ మన్నె రమేష్ ఆందోళన**



**పెనుగొండ,మేజర్ న్యూస్:** పెనుగొండ మండలం నడిపూడి పంచాయితీ నిధులు గోల్ మాల్ అయినవి అని గ్రామస్థుల నుండి వచ్చిన ఫిర్యాదులపై విచారణ నిమిత్తం వచ్చిన అధికారులు ఇప్పటి వరకు ఏమీ చర్యలు తీసుకోక పోవడం పలు అనుమానాలకు తావిస్తోందని వార్డు మెంబర్ ,క్లస్టర్ ఇన్ ఛార్జ్ మన్నె రమేష్ ఆందోళన వ్యక్తం చేసారు.ఆయన మాట్లాడుతూ అనుమతులు లేకుండా పంచాయితీ సొమ్ము ను సర్పంచ్ సొంత ఖాతాలలోకి మళ్ళించు కున్నారని,ఇంటి పన్ను వసూలు లో 6లక్షలు,కుళాయి పన్ను వసూళ్లలో 2 లక్షలు మాయం చేసారని,చేపల చెరువు లీజు కట్టే సొమ్మును సైతం స్వంతాని కి వాడుకున్నారని పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకుండా కమిషన్‌ల కోసం వేధిస్తున్నారని పలు ఫిర్యాదులపై విచారణ చేశారని అన్నారు. అయినా డివిజనల్ పంచాయితీ అధికారులకు అన్ని ఆధారాలు కనపడుతున్నా కూడా నివేదిక సమర్పించకుండా చర్యలు తీసుకో కపోవడం,జిల్లా కలెక్టర్ కుఫిర్యాదు చేసి 40 రోజులు,పిజిఆర్ఎస్ నందు ఫిర్యాదు చేసి 30 రోజులు కావస్తున్నా ఇప్పటి వరకు చర్యలు తీసుకోకుండా ఫిర్యాదును ముగించడంతో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని అన్నారు.

కార్యక్రమంలో నియోజకవర్గ వైద్య విభాగం కార్యదర్శి యాగాటి రామకృష్ణ,గ్రామటిడిపి అధ్యక్షులు కాండ్రకుల సత్యనారాయణ,ఉపాధ్యక్షులు కుసుమే చినబాబు,కార్యదర్శి నెక్కంటి సురేష్ బాబు, ఉందుర్తి జగదీష్,విడాల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య కళాశాల అధికారుల నిర్లక్ష్యం వల్లే విద్యార్థుల మధ్య ఘర్షణలు

**- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.శివకుమార్**



**ఏలూరు,మేజర్ న్యూస్** : ప్రభుత్వ వైద్య కళాశాల యాజమాన్యం నిర్లక్షం వల్లే విద్యార్థుల మధ్య ఘర్షణలు చోటు చేసుకుంటున్నాయని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్య క్షుడు శివకుమార్ విమర్శి ంచారు. ఏలూరులోని వైద్య కళాశాలలో విద్యార్థుల పట్ల ర్యాగింగ్‌కు పాల్పడటం బాధాకరమన్నారు. వైద్య కళాశాలలో చదువుతున్న విద్యార్థుల మధ్య ర్యాగింగ్ జరుగుతుందని తెలిసినప్పటికీ కళాశాల యాజమాన్యం,హాస్టల్ వార్డెన్ విద్యార్థులను పట్టించుకోకపోవడం వల్లే సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్ అనే పేరుతో జూనియర్ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. ఏలూరు ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యార్థులు చదవాలంటే ప్రశాంత వాతావరణం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

గత ఏడాది వైద్య కళాశాల హాస్టల్లో ఎలుకలు వస్తున్నాయని విద్యార్థులు ఇబ్బందికి గురవటం జరిగిందనే విషయాన్ని గుర్తు చేశారు. హాస్టల్లో భోజన సౌకర్యాలు సక్రమంగా లేవంటూ వైద్య విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు విమర్శించారు. అందువల్ల తక్షణమే ఏలూరు ప్రభుత్వ వైద్య కళాశాలలో జరుగుతున్న అరాచకాలను అరికట్టడంతో పాటు జిల్లా అధికారులు కళాశాలకు పరిశీలించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని శివ కుమార్ డిమాండ్ చేశారు.

# రాష్ట్రంలో నవోదయ విద్యాలయాల్లో భారీగా ఖాళీలు

**– ఆందోళన వ్యక్తం చేసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్**



**ఢిల్లీ /ఏలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని 15 నవోదయ విద్యాలయాల్లో 407 ఉపాధ్యాయ పోస్టులకు గాను,171 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రాష్ట్రంలోని నవోదయ విద్యాలయాలపై ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు లోక్ సభలో కేంద్ర విద్యా శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి సమాధానం ఇచ్చారు. దేశంలో ప్రతి జిల్లాలో ఒక నవోదయ విద్యాలయం ఉండాలనేది కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నదని, గత ఐదేళ్లలో దేశంలో 28 నూతన నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లోని 26 జిల్లాలకుగాను ఏలూరు సహా 13 జిల్లాల్లో నవోదయ విద్యాలయాలు ఉన్నాయని మిగిలిన జిల్లాల్లో ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. 13 జిల్లాల్లో ఉన్న15 నవోదయ విద్యాలయాల్లో 407 బోధనా సిబ్బంది, 322 బోధనేతర సిబ్బంది పోస్టులు ఉండగా,171 బోధనా సిబ్బంది (42శాతం), 155 బోధనేతర సిబ్బంది (48శాతం) పోస్టులు ఖాళీలు ఉన్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. ఇంత భారీగా ఖాళీలు ఉండిపోవడం విద్యార్థులపై ప్రభావం చూపుతుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. అయితే బోధనకు ఇబ్బంది లేకుండా తాత్కాలిక ప్రాతిపదికన కాంట్రాక్టు సిబ్బందిని నియమిస్తున్నామని కేంద్ర మంత్రి తెలియచేశారు.

– పాల ధరల నిర్ణయం రాష్ట్రం పరిధిలోనే – గిరిజన ప్రాంతాల్లో పాల సేకరణ, పాల ధరలపై ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన మరో ప్రశ్నకు కేంద్ర పాడి పరిశ్రమలశాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ సమాధానం ఇస్తూ...పాల రాష్ట్రంలో 1,118 గిరిజన గ్రామాలు సహా అన్ని ప్రాంతాల్లోనూ పాల ధరలను స్థానిక సహకార మరియు ప్రైవేట్ డెయిరీ సంస్థలే నిర్ణయిస్తున్నాయన్నారు. ఉత్పత్తి వ్యయం, మార్కెట్ స్థితిగతులను బట్టి ధరలు నిర్ణయించబడుతున్నాయని, కేంద్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమల శాఖ వీటిని పర్యవేక్షిస్తోందని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.



# నూతన డిప్యూటీ ఎంపీడిఓగా చింతా వెంకటరెడ్డి

**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** ప్రభుత్వం చేపట్టిన మండలానికి ఇద్దరు డిప్యూటీ ఎంపీడిఓలు నియామకం ప్రాతి పదికన స్థానిక మండలానికి నూతన డిప్యూటీ ఎంపీడిఓగా చింతా కుర్మ వెంకట రెడ్డి నియమితులు అయ్యారు. పోడూరు మండలం పండిత విల్లూరులో గ్రేడ్ 1 సెక్రటరీ గా పనిచేసిన వెంకటరెడ్డి పదోన్నతి పై ఇక్కడ మంగళవారం విధుల్లో చేరారు. ఆయనకు ప్రజా ప్రతినిధులు, కార్యాలయం సిబ్బంది అభినందనలు తెలిపారు.

# ఎజెండా అంశాలకు ఏకగ్రీవ ఆమోదం






**– ప్రతిపక్ష సభ్యులతో సహా సహకరించడం మంచి పరిపాలనకు నిదర్శనం**

**– నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు**

**ఏలూరు,మేజర్న్యూస్ :** ఎజెండాలోని అన్ని అంశాలను ప్రతిపక్ష సభ్యులతో సహా అందరూ ఏకగ్రీవంగా ఆమోదించడం.నగర అభివృద్ధికి ప్రజాసమస్యల పరిష్కార ఎజెండాగా మంచి పరిపాలనకు నిదర్శనమని ఏలూరు నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు అన్నారు.మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో మంగళవారం మేయర్ నూర్జహాన్ పెదబాబు అధ్యక్షతన కౌన్సిల్ సర్వసభ్య సాధారణ సమావేశం జరిగింది.

నగర అభివృద్ధి కోసం,ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఇటువంటి చక్కటి సాంప్రదాయ పద్ధతిలో కౌన్సిల్ సమావేశం జరగడం సంతోషదాయకమని అభివృద్ధికి సూచిక అని నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు అన్నారు. 18 అంశాలతో రూపొందించిన ఎజెండా మున్సిపల్ కార్మికుల జీవితాలకు భద్రత కల్పించే అంశాలు ఉన్నాయన్నారు. ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ 27 డివిజన్ కొంత ప్రాంతం దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గంలో కలిసి ఉండడం కారణంగా సచివాలయ సేవలువారికి వారికి ఇబ్బందికరంగా మారడంతో వారిని కార్పొరేషన్ నుంచి తొలగించి ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు చేసుకొనుటకు కౌన్సిల్ ఆమోదం తెలిపిందన్నారు.షెడ్యూల్ కులాల నివాసిత ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించుటకు కోటి రూపాయలు నిధులు కేటాయించడం జరిగిందన్నారు. నిబంధనల లోబడి స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడిని ఎన్నుకోవడం జరిగిందన్నారు.నిబంధనల ప్రకారం ట్రేడ్ లైసెన్స్ రుసుము ప్రస్తుత రేట్లపై 33శాతం పెంచు విషయమే కౌన్సిల్ ఆమోదం తెలిపింది అన్నారు.నగర పాలక సంస్థలో ఏడు పంచాయతీలు కలవకముందే ఏర్పడ్డ కరెంటు బిల్లు బకాయిలు అపరాధ రుసుము కలిపి 34 కోట్ల రూపాయలకు చేరిందని. బిల్లులు బకాయిలు చెల్లించడానికి ప్రత్యేక నిధులు మంజూరు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుటకు సమావేశం తీర్మానిం చిందని మేయర్ నూర్జహాన్ పెదబాబు తెలిపారు.కో–ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన 18 నెలల కాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య నగర పాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు నగర పాలక సంస్థ పాలకవర్గం, కమిషనర్ ఏ.భాను ప్రతాప్ అందరం కలిసికట్టుగా చేసిన కృషి ఫలితంగా కార్పొరేషన్‌కు వచ్చిన 453 కోట్ల రూపాయల నిధులతో నగరాన్ని సుందరీకరిస్తూ ప్రజలకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని అన్నారు.మున్సిపల్ కార్పొరేషన్ జనరల్ ఫండ్స్,ఇతర గ్రాంట్లు 49 కోట్ల రూపాయలతో శాసనసభ్యులు వారి ఆదేశాలతో రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టులు, ఫౌంటెన్లు నిర్మించడం జరిగిందన్నారు.అమృత్ 2.1నిధులు 291 కోట్ల రూపాయలతో నగరపాలక సంస్థలో కలిసిన ఏడు పంచాయతీలను కలుపుకొని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ట్రీట్మెంట్ ప్లాంట్, త్రాగునీటి కోసం 66 కిలోమీటర్ల పైపులైను,5 రిజర్వాయర్లు,1 సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్,20 ఎంఎల్ డి ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్మిస్తున్నామనీ తెలిపారు .5 కోట్ల 50 లక్షలు రూపాయలతో దెందులూరు వద్ద ఉన్న గోదావరి జలాల సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ లీకేజీ పూర్తిస్థాయిలో శాశ్వత పరిష్కార పనులు ప్రారంభించామన్నారు.డిప్యూటీమేయర్‌పప్పు ఉమామహేశ్వం రావు,కో–ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం మాట్లాడారు. సమావేశంలో కార్పొరేటర్లు కో–ఆప్షన్ సభ్యులతో పాటు మున్సిపల్ కమిషనర్ ఏ.భాను ప్రతాప్, అదనపు కమిషనర్ డి. శ్రీనివాస్ మున్సిపల్ ఇంజనీర్ ఈ. సురేంద్రబాబు, మేనేజర్ మూర్తి, పలువురు డి.ఇ లు ఏఈలు,అన్ని సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

# పోలీస్ పెట్రోల్ బంకుల్లో ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి ప్రోత్సాహకాలు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లాలో పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో నడుస్తున్న కైకలూరు,ఏలూరు టౌన్‌లోని 3 పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్ బంకుల్లో ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ మంగళవారం నగదు ప్రోత్సాహక బహుమతులు అందించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సేవా నిబద్ధత పెట్రోల్ బంకుల్లో పనిచేసే సిబ్బంది విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేయాలని, ముఖ్యంగా ప్రజలతో మర్యాద పూర్వకంగా నడుచుకుంటూ వారికి నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. పెట్రోల్ బంకు లో పని చేసే వారు ఉత్తమ సేవలు అందించే వారికి గుర్తింపుగా ప్రతినెలా నగదు ప్రోత్సాహక బహుమతులు అందిస్తామని, తద్వారా సిబ్బందిలో మరింత ఉత్సాహం పెరుగుతుందని తెలిపారు. ఏలూరు జిల్లా పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్ బంకులను విజయవంతంగా నడుపుతున్నందుకు,ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నందుకు ఎస్పీ ఉద్యోగులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ సతీష్, ఏఆర్ ఎస్ఐ రవీంద్ర ,పెట్రోల్ బంకుల్లో పని చేసే ఉద్యోగులు పాల్గొన్నారు.

# గంగానమ్మ జాతరకు వైఎం హెచ్ ఏ ఆధ్వర్యంలో కళా ఉత్సవం



**ఏలూరు,మేజర్న్యూస్ :**ఏలూరు వై.ఎం.హెచ్.ఎ. హాలులో సోమవారం ఏలూరు నగరంలో ఎంతో వైభవంగా, సమిష్టిగా నిర్వహిస్తున్న గంగానమ్మ జాతర తూర్పు వీధి, పడమర వీధి, దక్షిణపు వీధి, పవరుపేట, లక్ష్మీవారపుపేట, ఆదివారపుపేట, తంగెళ్ళమూడి కొలుపుల కమిటీల పెద్దల సమక్షంలో 200 ఏళ్ళకు పైగా చరిత్ర కలిగిన ఏలూరు గంగానమ్మ జాతర మహోత్సవ వైభవం సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి. అమ్మవార్ల జాతర చరిత్ర, విశిష్టత, జాతర సమయంలో ప్రజలు పాటించవలసిన నియమాలు, జాతరను ఏవిధంగా జరుపుకోవాలి అనే ముఖ్య విశేషాలు పెద్దలు, పంబల వారిచే ప్రసంగం సాంస్కృతిక కార్యక్రమాలు తొలుతగా గణపతి పూజా కార్యక్రమాలు, అనంతరం అమ్మవార్లను కళావేదికపై కొలువు తీర్చి భయమెచ్చ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎర్ర సోమలింగేశ్వర రావు, కె.వి సత్యనారాయణ కార్యనిర్వా కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు విరదల ముద్దుకృష్ణ, మజ్జి సూర్యకాం తరావు, వేణుగోపాల్ లునాని, వివి బాలకృష్ణారావు, జవ్వాజి మోహన్ విటల్ కోశాధికారి కానాల బాల వెంకట రమేష్ ఉపాధ్య క్షులు కేకే గుప్తా ఆర్ఎన్ఆర్ నాగేశ్వరరావు, వేమా కోటేశ్వరరావు ఎల్ వెంకటేశ్వరరావు ఎల్వీఆర్ పలువురు సభ్యులు పూజా కార్యక్రమాలు విశిష్టంగా నిర్వహించారు.

తదుపరి కార్యక్రమాల్లో భాగంగా. గండికోట రాజేష్ విద్యార్థులతో కూచిపూడి నృత్య ప్రదర్శన పంబలవాని పలుకుల్లో జాతర విశిష్ట వైభవం, పొదర్తి జ్యోతి వారి బృందం చే లలిత సహస్రనామ పారాయణం, మంత్రి ప్రగడ శ్రీహరి రావు జాతర ప్రవచనం విచ్చేసిన వారిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం ఏడు జాతర్ల కొలుపుల కమిటీ పెద్దలకు దీక్ష వస్త్రం కెవిఎస్ ట్రస్ట్ తరపున బహుకరణ. తదనంతరం విచ్చేసిన భక్తులకు అమ్మవారి ప్రసాద వితరణ కె.కె. గుప్తా సౌజన్యంతో ఘనంగా సత్కరిం చారు.ఈ కార్యక్రమాల కన్వీనర్‌గా మారం హనుమంతరావు వ్యవహరించారు.